క్లుప్తంగా

తహసీల్దార్ ఎదుట బైండోవర్



పట్టుబడిన నగదును చూపుతున్న సీఐ రమేశ్

హుజూరాబాద్‌రూరల్‌: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులను నిర్వహిస్తూ మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని శనివారం తహసీల్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ విజయ్‌కుమార్‌ ఎదుట బైండోవర్‌ చేసినట్లు సీఐ బొల్లం రమేశ్‌ తెలిపారు. పట్టణానికి చెందిన ఉషకోయిల విష్ణువర్ధన్‌, ఆకుల తిరుపతి, కొక్కుల సత్యనారాయణ గతంలో బెల్టుషాపులు నిర్వహించినందుకు గాను కేసు నమోదు చేయగా.. తిరిగి బెల్టుషాపులను నిర్వహించినందుకు గాను వారిపై కేసు నమోదు చేసి ముగ్గురికి రూ.80వేల జరిమానా విధించినట్లు చెప్పారు.

నగదు పట్టివేత

పట్టణ శివారులోని కేసీ క్యాంపు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌ పోస్టు వద్ద ఎలాంటి ఆధారాలు చూపకుండా తరలిస్తున్న నగదును పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. 9 మంది నుంచి రూ.10,88,600 నగదును పట్టుకొని సీజ్‌ చేసినట్లు వివరించారు.

పోస్టల్‌ బ్యాలెట్‌ ఓటింగ్‌ ప్రారంభం



గునుకులకొండాపూర్‌లో పోస్టల్‌ ఓటింగ్‌

గన్నేరువరం: గునుకులకొండాపూర్‌, జంగపల్లి గ్రామాల్లో పోస్టల్‌ బ్యాలెట్‌ ఓటింగ్‌ పక్రియను పోలింగ్‌ అధికారి శ్రీనివాస్‌, అసిస్టెంట్‌ పోలింగ్‌ అధికారి రవీందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధుల ఇంటి వద్దకు చేరుకుని పోస్టల్‌ బ్యాలెట్‌ ఓటింగ్‌ నిర్వహించారు. మైక్రో అబ్జర్వర్‌ నాగేంద్ర, భూమయ్య పాల్గొన్నారు.

చదువుతో సమాజంలో గుర్తింపు



మేళాలో పాల్గొన్న విద్యార్థులు

మానకొండూర్‌: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎస్‌ఎంసీ చైర్మన్‌ బొల్లబత్తుల సదానందం, అంగన్‌వాడీ టీచర్‌ బొల్లబత్తుల పల్లవి, పద్మ అన్నారు. చెంజర్ల ప్రాథమిక పాఠశాలలో ప్రథమ్‌ ఎడ్యుకేషన్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో శనివారం రెడ్‌నెస్‌ మేళా నిర్వహించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఉపాధ్యాయులు బొల్లబత్తుల ఆంజనేయులు, ఫౌండేషన్‌ సభ్యులు సుధాకర్‌, పార్థు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా గట్టయ్య

చొప్పదండి: బీజేపీ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా ఆర్నకొండకు చెందిన గొల్ల గట్టయ్యను నియామకం చేస్తున్నట్లు మండల అధ్యక్షుడు మావురం సదుర్శన్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్‌ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు. నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులకు గట్టయ్య కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌ పార్లమెంట్‌ మేనేజ్‌మెంట్‌ కమిటీ కోఆర్డినేటర్‌గా సదయ్య



జమ్మికుంట: కాంగ్రెస్‌ పార్టీ కరీంనగర్‌ పార్లమెంట్‌ మేనేజ్‌మెంట్‌ కమిటీ కోఆర్డినేటర్‌గా జమ్మికుంట పట్టణానికి చెందిన మొలుగూరి సదయ్యను నియమించినట్లు శనివారం టీపీసీసీ కమిటీ ఉత్తర్వులను జారీ చేశారు. వెలిచాల రాజేందర్‌రావు గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

శంకరపట్నం: మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశం కోరం లేక శనివారం వాయిదా పడింది. ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించగా.. ఎంపీపీ ఎమ్మెంతల సరోజన, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. గంటపాటు వేచి చూసినా సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీవాణి ప్రకటించారు.

పని చేయని సీసీ కెమెరాలు

- బొమ్మనపల్లిలో రూ.3.50లక్షలతో ఏర్పాటు
- పట్టించుకోని అధికారులు

చిగురుమామిడి: బొమ్మనపల్లి గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ఆరు నెలలుగా ఈ కెమెరాలు పని చేయకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2021–22లో పంచాయతీ నిధులు రూ.3.50లక్షలతో 22 సీసీ కెమెరాలను చిగురుమామిడి పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను గ్రామ ముఖ్య కూడళ్లలో గత పంచాయతీ పాలకవర్గం సూచించిన ప్రకారం ఏర్పాటు చేశారు. వీటిలో 12 మాత్రమే పని చేస్తున్నాయి. మిగిలిన 10 కెమెరాలు పని చేయడం లేదు. పని చేయని ఈ పది కెమెరాల్లో లాలయ్యపల్లె క్రాసింగ్‌ వద్ద, ఊరగుట్టమీద ఏర్పాటు చేసిన రెండింటిని కొందరు ఆకతాయిలు కావాలని నడవకుండా తీగను కట్‌ చేశారు. మిగిలినవి సాంకేతిక కారణాలతో పని చేయడం లేదు. ఇలా సాంకేతిక కారణాలతో పని చేయని సీసీ కెమెరాల విషయాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోగా.. ప్రస్తుతం వచ్చిన గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి కూడా దృష్టి సారించకపోవడంపై గ్రామంలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రత్యేకాధికారి వీటి మరమ్మతు చేయించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.



బొమ్మనపల్లిలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో పని చేయని సీసీ కెమెరా

100 మంది పోలీసులతో సమానం

గ్రామంలో సీసీ కెమెరాలు పని చేయక రాత్రి జరిగే దొంగతనాలు, ఉదయం, రాత్రి జరిగే వాహన ప్రమాదాలు తెలియని పరిస్థితి నెలకొంది. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమైనా.. అవి పని చేయకపోవడంతో ఎందరో బాధితులు తీవ్రంగా నష్టపోయారు. వీటిని సత్వరమే మరమ్మతు చేయించని పక్షంలో రాత్రి దొంగతనాలు జరిగే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

- మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు



మాట్లాడుతున్న నారదాసు లక్ష్మణ్‌రావు

హుజూరాబాద్‌: అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ పార్టీకి ఈ పార్లమెంట్‌ ఎన్నికల్లో ఓటర్లు కర్రు కాల్చి వాత పెట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్‌ పార్లమెంట్‌ ఎన్నికల హుజురాబాద్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. శనివారం హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్‌ మాజీ చైర్మన్‌ బండ శ్రీనివాస్‌, టూరిజం కార్పొరేషన్‌ మాజీ చైర్మన్‌, టీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి మాట్లాడారు. వరికి రూ.500 బోనస్‌ ఇస్తామని, ప్రతి మహిళకు రూ.2,500, రైతు భరోసా పేరుతో రూ.1,500, రైతు కూలీలకు 12,000 ఇస్తామని ఏ ఒక్క మాట నిలబెట్టుకోలేదన్నారు. రైతులకు సాగునీరు లేక, సరిపడా విద్యుత్‌ సరఫరా చేయక, ప్రజలకు తాగునీరు లేక సతమతమవుతుంటే.. కాంగ్రెస్‌ ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని అన్నారు. బీజేపీ మతపరమైన ప్రచారం చేస్తూ దేవుళ్ల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. కేసీఆర్‌ బస్సు యాత్రకు ప్రజలు నీరాజనం పడుతున్నారని అన్నారు. సింగిల్‌విండో చైర్మన్‌ ఎడవల్లి కొండల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు, నాయకులు మోరే మధు, దేవేందర్‌, చంద్రశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ జెండా ఎగురవేయాలి



గన్నేరువరంలో మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: పార్లమెంట్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యరారాయణ సూచించారు. మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో టీపీసీసీ మానకొండూర్‌ నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్‌కుమార్‌ అధ్యక్షతన శనివారం నిర్వహించిన గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల బూత్‌స్థాయి అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బూత్‌స్థాయి అధ్యక్షులు కష్టపడి పని చేశారన్నారు. ఈ ఎన్నికల్లో అదేవిధంగా ప్రచారం చేసి ఎంపీగా వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్‌ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మన్మోహన్‌రావు, సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానకొండూర్‌: రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యమని మానకొండూర్‌ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కేఎస్‌ఆర్‌ ఫంక్షన్‌ హాల్‌లో టీపీసీసీ మానకొండూర్‌ నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్‌కుమార్‌ ఆధ్వర్యంలో శనివారం మానకొండూర్‌, శంకరపట్నం, తిమ్మాపూర్‌ మండలాల కాంగ్రెస్‌ బూత్‌ అధ్యక్షుల సమావేశం జరిగింది. వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం పని చేయాలని కోరారు. నందగిరి రవీంద్రచారి, నర్సింగరావు, ఎస్‌ఎల్‌గౌడ్‌, బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి అండగా ఉంటా



పరామర్శిస్తున్న బండి సంజయ్‌కుమార్‌

చొప్పదండి: రాగంపేటలో వడదెబ్బకు గురై మృతిచెందిన రైతు ఐతరవేని రాజేశం కుటుంబాన్ని బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌కుమార్‌ శనివారం పరామర్శించారు. రాజేశం కొడుకు డిగ్రీ చదువుతుండగా.. కూతురు పదోతరగతి ఇటీవలే పూర్తి చేసింది. వారి కళాశాల చదువుకయ్యే ఖర్చు భరిస్తామని అన్నారు. ఆర్నకొండలో భోగ లత వడదెబ్బకు గురై మృతిచెందగా.. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మావురం సుదర్శన్‌రెడ్డి, గొల్ల గట్టయ్య, మొగిలి సారయ్య, బత్తిని బుచ్చయ్య తదితరులున్నారు.

ప్రచారానికి ఎండ ఎఫెక్ట్‌..

- ఉదయం 8 గంటల్లోపే ముగిస్తున్న కార్యకర్తలు

వీణవంక: మండలం నిప్పుల కొలిమిలా మారింది. వారం రోజులుగా 45–46 డిగ్రీల రికార్డు స్థాయిలో ఎండలు దంచికొడుతుండటంతో.. కార్యకర్తలు ఇంటి నుంచి బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రచారం చేయాలంటేనే జంకుతున్నారు. ఉదయం 8 గంటల్లోపే ఇళ్లకు చేరుకుంటున్నారు. సాయంత్రం ఏడు దాటితేనే ఇంటి నుంచి బయటికి వస్తున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. జమ్మికుంటలో ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి జన జాతర సభ మిట్ట మధ్యాహ్నం ఏర్పాటు చేయడంతో.. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐలమ్మ అనే వృద్ధురాలు వడదెబ్బతో మృతిచెందింది. మధ్యాహ్నం పూట సమావేశాలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రచారమే నిర్వహించడం లేదు. ఇప్పటివరకు కాంగ్రెస్‌ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు మాత్రమే వీణవంకలో కార్నర్‌ మీటింగ్‌ పెట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్‌ శనివారం రాత్రి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంట్లో బస చేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు కౌశిక్‌రెడ్డి ఇంట్లో కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మాత్రమే పాల్గొననున్నారు.

ఉనికి చాటే రాజకీయాలు మానుకోవాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌

హుజూరాబాద్‌రూరల్‌: ఉనికిని చాటేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌పై రాజకీయ ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు మిడిదొడ్డి శ్రీనివాస్‌ అన్నారు. శనివారం సింగాపూర్‌ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నాయకురాలు రాణీ రుద్రమ పొన్నంపై స్థాయికి మించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాయకులు మిడిదొడ్డి రాజు, గణేశ్‌, రాజేశం, కుమార్‌ తదితరులున్నారు.

రాణీ రుద్రమపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

వీణవంక: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ నేత రాణీ రుద్రమను అరెస్టు చేయాలని మండల కాంగ్రెస్‌ నాయకుడు ఎండీ సాహెబ్‌హుస్సేన్‌ డిమాండ్‌ చేశారు. స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో రుద్రమపై కాంగ్రెస్‌ నాయకులు ఫిర్యాదు చేశారు. గంగాడి రాజిరెడ్డి, చదువు జయపాల్‌రెడ్డి, ఈదునూరి పైడికుమార్‌, కర్ర తిరుపతిరెడ్డి, అభిలాష్‌రెడ్డి, ఎండీ అన్వర్‌ పాల్గొన్నారు.

సైదాపూర్‌: పొన్నంపై నిరాధార ఆరోపణలు చేసిందని రాణీ రుద్రమపై శనివారం సైదాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌లో మండల కాంగ్రెస్‌ నాయకులు ఫిర్యాదు చేశారు. ట్రావెల్స్‌ అధినేత నుంచి రూ.1.50కోట్లు, ఎన్‌టీపీసీ నుంచి బూడిద లారీలను ఆపి రూ.2కోట్లు, గ్రానైట్‌ వ్యాపారులను బెదిరించి కుటుంబ సభ్యులకు క్వారీలను దోచిపెడుతున్నాడని నిరాధారమైన ఆరోపణలు చేసిన రుద్రమని అరెస్టు చేసి విచారించాలని కోరారు.

బీటీ రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

శంకరపట్నం: మండలంలోని బీటీ రోడ్ల నిర్మాణంపై మానకొండూర్‌ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టి సారించాలని జెడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని జెడ్పీ చాంబర్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. గతంలో ఆముదాలపల్లి, బేతిగల్‌, ధర్మారం, వీణవంక, గట్టుదుద్దెనపల్లి, ఎరడపల్లి గ్రామాలకు సంబంధించిన ఆర్‌అండ్‌బీ రోడ్లకు సుమారు రూ.4కోట్లు నిధులు 2020లో మంజూరయ్యాయన్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌ జస్పాల్‌సింగ్‌ రెండేళ్లు గడిచినా పనులు చేయకపోవడంతో పనులు రద్దయ్యాయని అన్నారు. 2022లో మళ్లీ నిధులు మంజూరు చేసినా.. సదరు కాంట్రాక్టర్‌ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించినా పనులు ముందుకు సాగడం లేదన్నారు. మంజూరైన నిధులు రద్దు కాకుండా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని పనులు పూర్తి చేయాలని అన్నారు. వైస్‌ ఎంపీపీ రమేశ్‌, ఎంపీటీసీ తిరుపతి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌ బెడ్‌రూం ఇళ్లకు పైపులైన్‌



ప్రారంభిస్తున్న అధికారులు

తిమ్మాపూర్‌: మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్‌లో నిర్మించిన డబుల్‌ బెడ్‌రూం ఇళ్లకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. ప్రస్తుతమున్న పైపులైన్‌లో సమస్యతో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. దీంతో కొత్తగా పైపులైన్‌ పనులను శనివారం ప్రారంభించారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక నిధులతో పనులు చేపట్టారు. పనులను ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్‌, పంచాయతీ కార్యదర్శి కె.మహేందర్‌రావు, ఏపీవో రాజు పర్యవేక్షించారు.

జూనియర్‌ సివిల్‌ జడ్జిగా బాధ్యతలు



బాధ్యతలు స్వీకరించిన గడ్డం మేఘన

మానకొండూర్‌: కొండపల్కల గ్రామానికి చెందిన గడ్డం పురుషోత్తం, మాలతిలత దంపతుల ఏకైక కూతురు గడ్డం మేఘన జూనియర్‌ సివిల్‌ జడ్జిగా సిరిసిల్ల పట్టణంలో చార్జ్‌ తీసుకోవడంతో.. గ్రామంలో పద్మశాలీ కుల బాంధవులు టపాసులు పేల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. తొలి ప్రయత్నంలోనే రాష్ట్రంలో మూడో ర్యాంకును సాధించి జూనియర్‌ సివిల్‌ జడ్జిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని పద్మశాలీ కులస్తులు అన్నారు. మాజీ ఎంపీపీ గడ్డం వెంకటేశం, గడ్డం మార్కెండయ, పోచమల్లు, దాసరి శ్రీనివాస్‌, మిట్టపల్లి, రాజలింగం, పచ్చునూరి మధునయ్య, గడ్డం అశోక్‌, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం సదానందం, గడ్డం కోటేశ్వర్‌, గడ్డం తిరుపతి, సంపత్‌, దాసరి శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ పార్టీతోనే అభివృద్ధి



మొగిలిపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



సైదాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



వీణవంక: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్‌: కాంగ్రెస్‌ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మానకొండూర్‌ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పర్లపల్లి, మొగిలిపాలెం గ్రామాల్లో శనివారం కాంగ్రెస్‌ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌ తరఫున ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ నాయకుల ఎన్నికల ప్రచారం

సైదాపూర్‌: మండల కేంద్రంలో కాంగ్రెస్‌ నాయకులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. కూతురు విద్యాన్‌రెడ్డి, బొమ్మగాని రాజు, ఆంజనేయులు, మునిగంటి సంతోష్‌, గొల్లపెల్లి యాదగిరి, గొల్లపెల్లి రాజయ్య, అనగోని శ్రీనివాస్‌, బొల్ల సమ్మయ్య, పైడిపల్లి రమేశ్‌, బోనగిరి అనిల్‌, గాదపాక కొమురయ్య తదితరులున్నారు.

వీణవంక: కాంగ్రెస్‌ పార్టీ పార్లమెంట్‌ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల మాజీ అధ్యక్షుడు నల్ల కొండాల్‌రెడ్డి కోరారు. దేశాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్‌ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉపాధిహామీ కూలీలకు వివరించారు. సీనియర్‌ నాయకులు జగన్‌రెడ్డి, వావిలాల సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, నల్లగోని శ్రీనివాస్‌, మంద రాజిరెడ్డి, దాగు రాజిరెడ్డి, కొయ్యడ మల్లయ్య, పురంశెట్టి సురేందర్‌, తోట తిరుపతి, తిరుపతిరెడ్డి, ముసిపట్ల నారాయణరెడ్డి తదితరులున్నారు.

గడపగడపకూ బీఆర్‌ఎస్‌ ప్రచారం



జమ్మికుంట: ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



చెల్పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేశ్‌ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. సీనియర్‌ నాయకులు కొర్రి సతీష్‌, వడ్లూరి శశి, ఇల్లందుల రాజు, కనకం రత్నాకర్‌, ఎండీ సల్మాన్‌, వంతడుపుల నవీన్‌ తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బేతిగల్‌, ఘన్ముక్కుల గ్రామాల్లో కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్‌ మోరే సారయ్య, గొట్టిముక్కుల రవీందర్‌రావు, కొక్కిరాల శ్రీనివాసరావు, గొట్టిముక్కుల రాజేశ్వర్‌రావు, పొన్నాల రాజేశ్‌, ఘన్ముక్కులలో కాంతాల రాజిరెడ్డి, కట్కూరి మధుసూదన్‌రెడ్డి, నాగిడి సంజీవరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్‌: కరీంనగర్‌ బీఆర్‌ఎస్‌ పార్లమెంట్‌ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం చెల్పూర్‌ గ్రామంలో బీఆర్‌ఎస్‌ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్‌ మాజీ చైర్మన్‌ బండ శ్రీనివాస్‌, సీనియర్‌ నాయకులు ఇరుమల్ల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా..



దేశరాజ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



కుత్బుల్లాపూర్‌లో ఈటలకు మద్దతుగా ప్రచారం చేస్తున్న అఖిల్‌ పాషా

రామడుగు: దేశరాజ్‌పల్లిలో శనివారం కరీంనగర్‌ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్‌, నాయకులు వెలుముల రమేశ్‌, మీసాల సునీల్‌, ఉప్పు రవీందర్‌, వేముల గణేశ్‌, చందు, శేఖర్‌, సాయి, వినోద్‌, లచ్చయ్య, గణేశ్‌, మనోజ్‌, తిరుపతి, రాజు పాల్గొన్నారు.

వీణవంక: మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్‌ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆ పార్లమెంట్‌ పరిధిలోని కుత్బుల్లాపూర్‌ నియోజకవర్గంలో మండల బీజేపీ సీనియర్‌ నాయకుడు ఎండీ అఖిల్‌ పాషా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. శ్రీనివాస్‌, శివ, రఘురాం, ప్రసాద్‌ తదితరులున్నారు.

మానసాదేవిని దర్శించుకున్న వెలిచాల రేఖ



విరాళం అందజేస్తున్న వెలిచాల రేఖ

గన్నేరువరం: ఖాసీంపేట గ్రామ శ్రీమానసాదేవి ఆలయంలో శనివారం కాంగ్రెస్‌ పార్టీ కరీంనగర్‌ పార్లమెంట్‌ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సతీమణి వెలిచాల రేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యాన్నదానానికి రూ.5వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. అనంతరం ఖాసీంపేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ పార్టీకి ఓటేసి ఎంపీగా వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ తిరుపతి, మాజీ ఉప సర్పంచ్‌ బద్దం సంపత్‌రెడ్డి, సందవేని ఐలయ్య, కర్నె చంద్రయ్య, అకెన వైకుంఠం, కూన అనిల్‌, కల్లెపల్లి కొమురయ్య పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

సైదాపూర్‌: మండలంలోని పురుషుల పొదుపు సమితి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులను సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్‌ శనివారం అందజేశారు. రాయికల్‌ పురుషుల పొదుపు సంఘంలో సభ్యులుగా కొనసాగుతున్న పోతుగంటి రామకృష్ణారెడ్డి, దాసరి రాజయ్య మృతిచెందగా.. వారి కుటుంబ సభ్యులకు రూ.96వేల చొప్పున బీమా తదితర పద్దుల కింద మంజూరైన చెక్కులను అందజేశారు. సంఘం సభ్యులున్నారు.